సమాజసేవ కోరమండల్ ఫెర్టిలైజర్స్ లక్ష్యం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సమాజ సేవను సామాజిక బాధ్యతగా భావించి పలు సేవా కార్యక్రమాలను తమ కోరమాండల్ ఫెర్టిలిజర్ సంస్థ నిరంతరం కొనసాగిస్తోందని ఆ సంస్థ మహిళా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో కోరమండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ క్లబ్ అధ్యక్షురాలైన వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్నామని అన్నారు. ఇతరులకు సాయం చేస్తుంటే మనలో సానుకూల దక్పథం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, లక్ష్మీ సృజన, అడబాల రత్నప్రసాద్, పార్థసారథి, రాఘవరావు పాల్గొన్నారు.

బాబు అరెస్టుపై ఆగ్రహజ్వాల

కాకినాడ డిపోలో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు

సామర్లకోటలో..

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుపై కాకినాడ జిల్లాలో టిడిపి శ్రేణులు నిరసనకు దిగాయి. పోలీసుల సూచనలతో బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కాకినాడ డిపో పరిధిలో మొత్తం 269 సర్వీసులకు గాను శనివారం తెల్లవారుజామున 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ 135 సర్వీసులు మాత్రమే తిరిగాయని డిఎం ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి, యంత్రాంగం

టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్‌ను ఆయన స్వగ్రామం జగ్గంపేట మండలం ఇర్రిపాకలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ యనమల దివ్యను హౌస్ అరెస్టు చేసి నిర్బంధించారు. కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబును శనివారం ఉదయాన్నే అరెస్టు చేసి కోరంగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాకినాడ నగరంలో పలువురు టిడిపి కార్యకర్తలు మెయిన్ రోడ్డుపై నిరసన ప్రదర్శన చేశారు. పలు దుకాణాలను మూయించి వేశారు. వారిని అడ్డుకున్న పోలీసులు అరెస్ట్ చేసి పలు వాహనాల్లో వివిధ స్టేషనులకు తరలించారు. పిఠాపురం మాజీ ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్‌ఎన్.వర్మ కాకినాడలో నివాసం ఉంటున్నారు. ఆయన ఇంటిని చుట్టుముట్టిన పోలీసులు ఉదయాన్నే అరెస్టు చేసి కోరంగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి గృహ నిర్బంధం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మూర్తిని కోరంగి పోలీస్ స్టేషన్ కు తరలించారు. **రౌతులపూడి** పార్టీ మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, పైల సాంబశివరావు, పసగడుగుల రమణ, పైల అశోక్, సోమరౌతు రవి ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. **ఏలేశ్వరంలో** ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభను గృహనిర్బంధం చేశారు. దీంతో బాలాజీ చౌక్ సెంటర్లో ధర్నా చేపట్టారు. **సామర్లకోట రూరల్** మండలం సెంటర్ ఎన్టిఆర్ విగ్రహం వద్ద నల్ల కండువాలు ధరించి ఆందోళన చేపట్టారు. వారిని సామర్లకోట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎంఎల్‌సి నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్, మరో వందమందిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. వేట్లపాలెంలో కెనాల్ రోడ్డులో టైర్లకు నిప్పంటించి, రోడ్డుపై బైఠాయించారు. **తాళ్లరేవు** గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మెయిన్ రోడ్డుపై బైఠాయించారు. మానవహారం చేపట్టారు. తాళ్లరేవు సంతపేట సెంటర్ నుంచి సిహెచ్‌సి వరకూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కోరంగి పోలీస్ స్టేషన్ వద్ద పిఠాపురం ఎంఎల్ఎ వర్మ, పిల్లి బాబు విలేకరులతో మాట్లాడారు. **జగ్గంపేట రూరల్** మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఇర్రిపాకలో ర్యాలీ నిర్వహించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ నోటికి నల్ల రిబ్బన్ కట్టి నిరసన తెలిపారు. **కోటనందూరు** యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో తుని పట్టణంలో భారీ నిరసన చేపట్టారు. యనమల కృష్ణుడు, గాడి రాజబాబును కోటనందూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. **కరప** ఎన్టిఆర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

కరపలో..

గండేపల్లిలో..


జగ్గంపేటలో..

కోటనందూరులో..

ఏలేశ్వరంలో..

తాళ్లరేవులో..

అరెస్టుకు సిపిఎం ఖండన

ప్రజాశక్తి-కాకినాడ

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి నంద్యాలలో ఆయన వసతిపై దాడి చేసి, జనాన్ని భయభ్రాంతులకు గురి చేసి, తెల్లవారుజామున అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ ఖండించింది. ఈ మేరకు పార్టీ కన్వీనర్ ఎం.రాజశేఖర్ శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు దిగిన టిడిపి కార్యకర్తలను రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్బంధం చేయడం, ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, ఆయన కుమారుడు లోకేష్‌ను అనుమతించకపోవడం అప్రజాస్వామికమన్నారు. ఈ అరెస్టులను సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తోందన్నారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని కోరారు.

సిబిసిఎంసి ఆస్తులు అన్యాక్రాంతం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సిబిసిఎంసిలో రూ.కోట్ల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నా జిల్లా యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఎపి స్టేట్ కమిటీ ఆఫ్ స్టాఫ్ జనరల్ సెక్రెటరీ జయంత్ అన్నారు. శనివారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద పలువురు ప్రజాసంఘాల నాయకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జయంత్ మాట్లాడుతూ క్రైస్తవ బాప్టిస్ట్ పిల్లల చదువుల నిమిత్తం ఏర్పాటు చేసిన విద్యావ్యవస్థ సిబిసిఎన్‌సి ఆస్తుల సంరక్షణ కమిటీ పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్‌ను ముత్తాబత్తుల రత్నకుమార్ అనే వ్యక్తి తనకు ఏ మాత్రం సంబంధం లేకపోయినా ట్రస్ట్ ప్రెసిడెంట్‌ను అంటూ ఆస్తులను ఒక్కొక్కటిగా అమ్ముతున్నా యంత్రాంగం చోద్యం చూస్తోందన్నారు. ఆస్తుల విక్రయాలకు సంబంధించి న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆస్తులు సంరక్షణ తప్ప, విక్రయాలకు అవకాశం లేదంటూ కోర్టు ఇచ్చిన తీర్పు పత్రాలు ఉన్నప్పటికీ అడ్డగోలు విక్రయాలు ఎలా చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, ఆర్‌డిఒ, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం శూన్యమన్నారు. ఇప్పటికైనా సిబిసిఎన్‌సి ప్రాంగణంలో జరుగుతున్న అక్రమ విక్రయాలు, అనధికారిక నిర్మాణాలు తక్షణం నిలుపుదల చేసి అక్రమాలకు పాల్పడుతున్న ముత్తాబత్తుల రత్నకుమార్‌ను బయటకు గెంటివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏనుగుపల్లి కృష్ణ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న క్రైస్తవ సంఘాల నాయకులు

రాంబాబు మృతికి సిఐటియు సంతాపం

ప్రజాశక్తి-పిఠాపురం

భవన నిర్మాణ కార్మిక సంఘం పిఠాపురం కమిటీ సభ్యుడు మోరుకుర్తి రాంబాబు అకాల మృతికి సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సంతాపం తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాల్లో రాంబాబు పాల్గొన్నారన్నారు. అటువంటి వ్యక్తి మృతి తీరని లోటన్నారు. రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు కె.చిన్నా, విశ్వనాథం, డి.సత్యనారాయణ, కె.రమణ, ఎం.సూరిబాబు ఉన్నారు.

గర్భిణులకు భోజనం అందజేత

ప్రజాశక్తి- రౌతులపూడి

మండల కేంద్రమైన రైతులపూడి ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి జానకీదేవి శనివారం గర్భిణులకు భోజన సహాయం అందజేశారు. ప్రతినెలా 9న ఆసుపత్రికి వచ్చిన గర్భిణులకు భోజన సదుపాయం దాతలు సాయంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల తన వంతుగా గర్భిణులకు భోజన సహాయం అందజేశారు. వైద్యాధికారి జానకిదేవిని ఆసుపత్రి సిబ్బంది ప్రజాప్రతినిధులు అభినందించారు.

గరికపాటికి పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజానాట్యమండలి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు భవనంలో ప్రజా కళాకారుడు డాక్టర్ గరికపాటి రాజారావు వర్ధంతి సందర్భంగా శనివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు దగ్గు రొంగల వీర్రాజు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు ప్రసంగిస్తూ ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుల్లో ఒకరైన డాక్టర్ రాజారావు ప్రజా కళల అభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన ఆధ్వర్యంలో రూపొందించిన కళారూపాలు, ప్రజలు, కార్మికుల్లో కళారూపాలు తీసుకొచ్చిన చైతన్యం వివరించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రజా కళాకారులు ముందుకు సాగాలన్నారు. ఈ సభలో దారపురెడ్డి కృష్ణ, సత్యనారాయణ, సుబ్బలక్ష్మి, చింతల సత్యనారాయణ, మహాపాతిన రాంబాబు, సిరపరపు బంగారురాజు, తాడిశెట్టి గంగ, అమృత, నమ్రత, సీతన్న పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి ఎపిజిఇఎఫ్ కీలకపాత్ర

ప్రజాశక్తి-కాకినాడ

ఉద్యోగుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ (ఎపిజిఇఎఫ్) కీలక పాత్ర పోషిస్తోందని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా పరిషత్ కళ్యాణ మండపంలో ఎపిజిఇఎఫ్ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కాకర్ల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఆయా జిల్లాల్లో ఫెడరేషన్‌ను బలోపేతం చేసేందుకు కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. త్వరలోనే సిపిఎస్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు సిఎం జగన్ హామీ ఇచ్చారన్నారు. వారిని రెగ్యులర్ చేసేందుకు ఉన్న అడ్డంకులను తొలగించాలని తాము సిఎంను కోరినట్లు చెప్పారు. సిపిఎస్ ఉద్యోగుల గురించి ఆయన మాట్లాడుతూ వారికి కూడా 2014 జూన్ 15కి ముందున్న ఐదేళ్ల సర్వీస్ దాటిన వారిని పరిగణలోకి తీసుకుంటామని సిఎం చెప్పారని ఆ నిబంధనను తొలగించి అందర్నీ తీసుకోవాలని తాము సూచించినట్లు చెప్పారు. సిపిఎస్ ఉద్యోగులు కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులర్ చేసేందుకు తమ ఫెడరేషన్ వివిధ రూపాల్లో ప్రయత్నం చేస్తుందని, దాని ఫలితం త్వరలోనే ఉంటుందనే ఆశ భావాన్ని వెంకట్రామిరెడ్డి వ్యక్తం చేశారు. తమ ఫెడరేషన్లో 130 సంఘాలు ఉండగా అందులో 29 గుర్తింపు సంఘాలు ఉన్నాయన్నారు. ఉద్యోగ సమస్యలన్నీ వరుస క్రమంలో పరిష్కరించేందుకు సిఎం జగన్ సానుకూలత వ్యక్తం చేస్తున్నట్లు కాకర్ల చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవ పాల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విప్పర్తి నిఖిల్ కృష్ణ, రాష్ట్ర ఫెడరేషన్ కో చైర్మన్ విఎస్ దివాకర్, రాష్ట్ర కోశాధికారి జి.రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలుగు జ్యోతి, జిల్లా సెక్రెటరీ జనరల్ పిఎన్‌వి.సత్యనారాయణ, నాయకులు నక్కా వెంకటరత్నం, గోవర్ధన్, సూరిబాబు, శ్రీనివాస్, సత్యనారాయణ, ఈశ్వర సాయి, మెహబూబ్ బాషా పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాకినాడ జిల్లా అధ్యక్షురాలిగా డి.శ్రీలలిత, ప్రధాన కార్యదర్శిగా డి.తాతాజీరావు, ఉపాధ్యక్షునిగా పి.సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా షేక్ మహబూబ్ బాషా ఎన్నికయ్యారు.

సమావేశంలో కాకర్ల వెంకట్రామిరెడ్డి

జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు డిమాండ్ చేశారు. ఈ నెల 8 నుంచి 14 వరకు జరిగే ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రలో భాగంగా ప్రతిపాడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి పిజి వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు తిరుగమన దిశలో నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. జిఒ 77వల్ల పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ కోల్పోయారన్నారు. జిఒ నెంబర్ 107, 108 ద్వారా వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని, వసతి గృహాలకు, మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం అందించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

సైకిల్ యాత్రలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కార్టూ'నిజం'



వచ్చే ఎన్నికల్లో మనపార్టీ ప్రస్తుత టమాటా ధరలా ఐపోతుందేమోననిపిస్తోంది సార్..!!

ఆధారాలతోనే చంద్రబాబు అరెస్ట్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పలు దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగా ఎపి సిఐడి పక్కా ఆధారాలతోనే టిడిపి అధ్యక్షులు చంద్రబాబును అరెస్టు చేసిందనిరాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు తెలిపారు. శనివారం సామర్లకోట పార్టీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దొరబాబు మాట్లాడారు. జిఎస్‌టి కోసం ఆయా షెల్ కంపెనీలు చేసిన ప్రయత్నాల మూలంగా కేంద్ర ప్రభుత్వమే ముందుగా ఈ కుంభకోణాన్ని గుర్తించిందన్నారు. 2020 నుంచి వివిధ దర్యాప్తు సంస్థలు పక్కా ఆధారాలను సేకరించి, అనేకమందిని అరెస్టు చేసినట్టు చెప్పారు. ఎట్టకేలకు ఈ కుంభకోణంలో చంద్రబాబు పాత్ర నిరూపితం కావడంతో ఎపి సిఐడి అరెస్ట్ చేయడం జరిగిందని దొరబాబు తెలిపారు. ఈ కేసులు మాత్రమే కాక మరికొన్ని కుంభకోణాల్లో చంద్రబాబు పాత్రను గుర్తించారన్నారు. త్వరలోనే ఆయా కేసుల్లోనూ చర్యలు కొనసాగుతాయని చైర్మన్ దొరబాబు వివరించారు. 2014లోనే స్కిల్ స్కాంకు చంద్రబాబు తెరతీసారని, చంద్రబాబు అరెస్టు విషయంలో ప్రభుత్వంపై, తమ అధినేత జగన్‌పైన టిడిపి నాయకులు, కార్యకర్తలు విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, పెద్దాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కన్నబాబు

2017లోనే చంద్రబాబుపై కేసు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌పై వైసిపి ప్రభుత్వంపై విమర్శలు సరికాదని పార్టీ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కాకముందు నుంచే ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు. 2017లోనే దీని మూలాలు బయట పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలోని జిఎస్‌టి ప్రత్యేక బృందాలు హవాలా రుపంలో డబ్బు తరలించినట్టు గుర్తించారన్నారు.

లోక్ అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం, కరప

పెద్దాపురం కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1,022 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కేసుల పరిష్కారానికి మూడు బెంచ్‌లు ఏర్పాటు చేశారు. మొదటి బెంచ్‌కు 7వ అదనపు జిల్లా జడ్జి నీతా ఆర్ ఓరా అధ్యక్షతన న్యాయవాది ఎస్.మురళి శ్రీనివాస్ సభ్యులుగా, 2వ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.సరస్వతి అధ్యక్షతన న్యాయవాది బివి.పద్మాసిని సభ్యులుగా, 3వ బెంచ్‌కు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సి.బుల్లెమ్మ అధ్యక్షతన న్యాయవాది ఎం.రాంబాబు సభ్యులుగా నిర్వహించారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌కు హాజరైన వారికి ఇన్నర్ వీల్ క్లబ్, అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దూర్వాసుల నాగమణి, ఎస్.విశాలాక్షి పాల్గొన్నారు.

పెద్దాపురంలో జాతీయ లోక్ అదాలత్

నిందితునికి ఫిర్యాది ఆర్థిక సాయం

కాకినాడ కోర్టులో శనివారం మెగా లోక్ అదాలత్‌లో కరప పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసు రాజీ కుదిరి నిందితునికి ఫిర్యాదుదారుడు ఆర్థిక సహాయం చేసిన అరుదైన సంఘటన చోటు చేసుకుందని కరప ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. ఒక రోడ్డు ప్రమాదం నక్కా విజయకుమార్ కేసులో నిందితుడైన రాయవరం మండలానికి చెందిన గంగుల గంగరాజుపై కేసు రాజీ చేసుకోవడమే కాక అతడి కుటుంబ పరిస్థితి బాగా లేకపోవడంతో రూ.10,000 ఆర్థిక సాయం చేశారు.

శృంగార వల్లభ స్వామికి రూ.4.49 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

దివిలి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.3,44,930, అన్నదాన విరాళాల ద్వారా రూ.88,924, కేశఖండన ద్వారా రూ.15,400 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహాఅన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ చైర్మన్ మత్రిపూడి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, పెద్దింటి నారాయణచార్యులు, పురుషోత్తమాచార్యులు, కృష్ణ, రమేష్, సత్యనారాయణ, అంజనీ కుమార్, మార్కండేయులు సేవలందించారన్నారు.

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరంలో గ్రామాభివృద్ధికి అవసరమైన నిర్మాణ పనులకు కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్, స్థానిక ఎంఎల్ఎ పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం శంకుస్థాపనలు నిర్వహించారు. మార్కెట్‌ల మాంసాహార దుకాణాల సముదాయం, మినీ ఆటో నగర్, హిందూ శ్మశాన వాటిక, పెన్షనర్స్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ కాంపౌండ్ వాల్ ప్రారంభ శిలా ఫలకం ఆవిష్కరించారు. సర్పంచ్ ఎస్.కుమార్ రాజా ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు, కార్యదర్శి రామకృష్ణ స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులకు నూనెలు, సబ్బులను చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి శనివారం పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సభలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కూడా సబ్బులు, జోళ్లు, నూనె ఇచ్చిన ఘనత పెద్దాపురం మున్సిపాలిటీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉపకరణాలు అందిస్తున్న కౌన్సిల్ కార్యవర్గం

నేరాలు ఘోరాలు

కళాకారుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

అనారోగ్యంతో బాధపడుతున్న ఒక కళాకారుడు సామర్లకోటలో శనివారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సామర్లకోట రైల్వే ఎస్ఐ బొట్టా లోవరాజు తెలిపిన వివరాల ప్రకారం.. రంగంపేట మండలం కె. కొత్తపాడు గ్రామానికి చెందిన వీరముష్టి కళాకారుడు మిరియాల లోవయ్య (లోవరాజు) (42) గత మూడేళ్లుగా టిబి వ్యాధితో బాధపడుతున్నాడు. అతను వైద్యం చేయించుకోకుండా భార్య మాట వినకుండా ఇళ్ల వదిలి తిరుగుతూ మద్యంతాగుతున్నాడు. మనస్తాపానికి గురైన అతను సామర్లకోట అయిదు తూములు వద్ద డౌన్ రైల్వే లైన్ ట్రాక్‌పై రైలు కింద తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని వివరాలు కీమెన్ సమచారం మేరకు సేకరించి బందువులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి సామర్లకోట రైల్వే ఎస్ఐ బొట్టా లోవరాజు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహంను బంధువులకు అప్పగించినట్లు చెప్పారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

పురుగుల మందు తాగిన మహిళ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిందని ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు వివరాల మేరకు గత నెల 28న పి.నాయకంపల్లి గ్రామానికి చెందిన చమ్మంగి లక్ష్మికొంతకాలంగా మతిస్థిమితం లేకుండా, అనారోగ్యంగా ఉంటూ మనస్తాపం చెందింది. ఆమె పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడింది. ఆమెను వైద్యం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం చనిపోయినట్లుగా ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు పై గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

యానాం మద్యం బాటిల్స్ సీజ్

ప్రజాశక్తి-గోపాలపురం

కారులో అక్రమంగా తరలిస్తున్న 504 యానాం రాష్ట్రానికి చెందిన మద్యం బాటిల్స్ సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు దేవరపల్లి సిఐ అనసూరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన మద్యం బాటిళ్లు, అరెస్ట్ చేసిన ఇద్దరు వ్యక్తుల కేసు విషయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ గోపాలపురం ఎస్ఐ కర్రి సతీష్ కుమార్‌కు వచ్చిన సమాచారం మేరకు ఈ నెల 8వ తేదీ శుక్రవారం సాయంత్రం సమయంలో ఎస్ఐ తన సిబ్బందితో గుడ్డిగూడెం రోడ్డులోకనక దుర్గమ్మ తల్లి గుడి వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఒక కారులో యానాంకు చెందిన 504 మద్యం బాటిల్స్‌ను కాకినాడకు చెందిన నరుకుల వెంకటేష్ అను వ్యక్తి అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. గోపాలపురం గ్రామం బిసి కాలనీకి చెందిన మేక రాజా రమేష్ యానం తెస్తున్న మద్యం ను కొనుగోలు చేసి ఎటువంటి అనుమతులు లేకుండా అధిక రేట్లకు అమ్మి డబ్బును సంపాదిస్తున్నట్లు దీంతో ఆ వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిని రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టునకు శనివారం తరలించినట్టు తెలిపారు.

వాడపల్లి వెంకన్న ఆలయంలో కిక్కిరిసిన భక్తుల క్యూలైన్

క్యూలైన్‌లో యాత్రికుల అవస్థలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వెంకన్న ఆలయానికి వచ్చే యాత్రికులకు అనుకూలంగా ఆలయ అధికారులు సౌకర్యాలు కల్పించకపోవడంతో క్యూ లైన్ లో అవస్థలు పడుతున్నారు భక్తుల రద్దీ దశ్య ఉచిత దర్శనం, రూ.50 దర్శనం రూ.200 దర్శనంగా ఆలయ అధికారులు విభజించారు వీరికి క్యూలైన్లు ఏర్పాటు చేయకపోవడంతో తాత్కాలిక క్యూ లైన్ లోనే యాత్రికులు స్వామివారిని దర్శించుకుంటున్నారు ఉచిత దర్శనానికి సైతం నాలుగు గంటలపైనే పడుతోంది. క్యూలైన్లు కిక్కిరిసిపోవడంతో వద్దులు చిన్నారుల సైతం అల్లాడిపోతున్నారు. ఊపిరాడక కొంతమంది సోమశిల్లి పోతున్నారు మధ్యలో ఇరుక్కుపోయి అవస్థలు పడుతున్నారు. క్యూలైన్లో సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు శనివారం ఒకానొక దశలో తోపులాటలు కూడా చోటు చేసుకున్నాయి

పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం

ప్రజాశక్తి - తాళ్లపూడి

పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తలను అధిష్టానం గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. తాళ్లపూడి పట్టణ వైసిపి అధ్యక్షునిగా నియమితులైన మైగాపుల ఆంజనేయులు వైకాపా నాయకులతో శనివారం మంత్రిని కలిసి కతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో వైసిపి నాయకులు నక్కా చిట్టిబాబు, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, కోదాటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

శివాలయంలో విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - కడియం

మండల కేంద్రమైన కడియంలో భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఆదియోగి రూపంలో ఉన్న పరమశివుని విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన ప్రముఖదాత వట్టికూటి వెంకటరమణ, సత్యసాయి రామ్ ప్రసాద్(బుల్లిబాబు) సోదరులు తమ తల్లిదండ్రులు స్వర్గీయ వట్టికూటి అప్పారావు గంగవేణి దంపతుల జ్ఞాపకార్థం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వెంకటరమణ మాట్లాడుతూ తనకు అక్షరాభ్యాసం చేయించిన స్థానిక శివాలయ ప్రధాన అర్చకులు దివంగత అప్పలి శ్రీమన్నారాయణ సూచన మేరకు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. పరమశివుని విగ్రహావిష్కరణ తో ఆలయం నూతన శోభను సంతరించుకుంది. స్వేతవర్ణ కాంతిలో కొలువుతీరిన శివుడిని దర్శించుకుని భక్తులు పూజలుచేశారు.

చినుకు పడిందంటే వణుకే...

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ముఖ్యపట్టణాలైన రాజమహేంద్రవరం, కాకినాడలో చినుకు పడితే ప్రజల్లో వణుకు మొదలవుతోంది. పలు కాలనీలు చిన్నపాటి వర్షాలకు ముంపునకు గురవుతున్నాయి. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ప్రధాన కూడళ్ళ సైతం చెరవుల్లా మారిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పట్టణ జనాభా రోజు రోజుకీ పెరుగుతున్న విషయం విదితమే. పెరిగిన జనాభాకు తగ్గట్లుగా కార్పొరేషన్ పాలనా యంత్రాంగం సేవలపై దృష్టి పెట్టకపోవటమే ఈ దుస్థితికి కారణమని పలువురు విమర్శిస్తున్నారు. ఈ రెండు పట్టణాల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం 6.50 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. గడిచిన పదేళ్లలో మరో లక్ష మంది పట్టణాలకు తరలి వచ్చినట్లు అంచనా. అయితే రెండు దశాబ్దాల క్రితం అప్పటి అవసరాలకు తగ్గట్లుగా ఏర్పాటు చేసిన డ్రెయిన్లే దిక్కవుతున్నాయి. మేజర్, మైనర్ డ్రయిన్లను ఆధునీకరణకు చర్యలు తీసుకోపోవటంతో చిన్నపాటి వర్షాలక రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. పాలనా యంత్రాంగం ఈ రెండు పట్టణాలల్లో రూ.కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రజల ప్రధాన అవసరాలు తీర్చడంలో విఫలమవుతోందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా చిత్తశుద్ధితో మురుగునీరు పారుదల వ్యవస్థను ఆధునీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

చంద్రబాబు అరెస్టుతో భగ్గుమన్న టిడిపి శ్రేణులు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అరెస్టుతో ఆ పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఎక్కడికక్కడ నిరసనలు తెలిపిన ముఖ్య నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లకు తరలించడం పలు విమర్శలకు దారి తీసింది. యువగళం పేరుతో ఆ పార్టీ యువనేత నారా లోకేష్ చేపట్టిన కార్యక్రమం జిల్లాకు చేరుకున్న విషయం విదితమే. దీంతో తెలుగుదేశం శ్రేణుల్లో నూతనోత్తేజం కనిపించింది. మరుసటి రోజునే చంద్రబాబును అరెస్టు చేయటంతో లోకేష్ అర్థాంతరంగా కార్యక్రమాన్ని నిలిపివేసి విజయవాడకు తరలి వెళ్లారు. చంద్రబాబు అరెస్టుతో ఒక్కసారిగా ఆ పార్టీ శ్రేణుల్లో ఆవేదన వ్యక్తమైంది. దీంతో ఎక్కడికక్కడే జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేసే క్రమంలో గవర్నరుకు తెలియజేయాలనే నిబంధనలను సైతం ఉల్లంఘించినట్లు ఆ పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్దంగా విచారణ జరపాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

సిపిఎం సమర భేరి విజయవంతం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఎం మోగించిన సమరభేరి విజయవతమైంది. జిల్లావ్యాప్తంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో నిర్వహించిన ఆందోళనా కార్యక్రమాలలో వివిధ రంగాలకు చెందిన ప్రజలు భాగస్వాములయ్యారు. ఒక వైపు విద్యుత్ ఛార్జీల భారాలు, మరో వైపు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరో వైపు ఉద్యోగ వర్గాలకు కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన విషయం విదితమే. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు అమలు చేయకపోవటంతో ఆయా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మరో వైపు ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామంటూ నమ్మించిన ప్రధాని మోడీ ఆచరణలో పూర్తి భిన్నమైన విధానాలను అవలంబించారు. దీంతో నిరుద్యోగులు సైతం ఈ ఆందోళనలో భాగస్వాములై తమ నిరసనను వ్యక్తం చేశారు.

యానాం వార్తలు

రామ్మూర్తిని సత్కరిస్తున్న సంస్థ ప్రెసిడెంట్ చింతం రామకృష్ణ

ఘనంగా ఉద్యోగుల సంస్థ వార్షికోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంస్థ ఏడవ వార్షికోత్సవాన్ని స్థానిక గాజుల వారి వీధిలో ఉన్న శ్రీ పార్వతీశ్వరమ్మ ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ది యానాం తెలగా కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు కాటంశెట్టి వెంకట రామూర్తి పాల్గొన్నారు. సంస్థ ప్రెసిడెంట్ చింతం రామకష్ణ మాట్లాడుతూ సంస్థ చేసిన సేవా కార్యక్రమాలను ఉద్యోగులకు వివరించారు. అనంతరం నూతన కార్యవర్గంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నల్లా వెంకన్న,గాజుల బ్రహ్మానందం,చెక్కల అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

తపాలా బీమా సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన తపాలా శాఖ జీవిత బీమా సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి) కాకినాడ మేనేజర్ కె.రాజ్‌కుమార్ అన్నారు. తాళ్లరేవు అంబేద్కర్ భవనంలో కాకినాడ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ప్రకాశరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రజలకు ఆధార్ కార్డు, వేలిముద్ర ఆధారంగా ప్రతి గ్రామీణ పోస్ట్ ఆఫీస్‌లో సులువుగా ఖాతా తెరవబడుతుందని తెలిపారు. కేవలం రూ.210తో ప్రతి ఒక్కరు ఖాతా తెరుచుకోవచ్చన్నారు. కేవలం రూ.396తో రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం పొందే పాలసీ ఒక్క పోస్టల్ శాఖలో మాత్రమే ఉందని అన్నారు. పాము కాటుకు సైతం ఈ ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. 18 నుంచి 65 ఏళ్ల లోపు వారందరు ఈ పాలసీ చేసుకోవడానికి అర్హులన్నారు. గ్రామ సురక్ష, గ్రామ సుమంగళ్, గ్రామ ప్రియ, గ్రామ సువిధ, గ్రామ సంతోష్, చిల్డ్రన్ పాలసీ, సుకన్య సమృద్ధి యోజన, మహిళా సమద్ధి యోజన వంటి పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిబిరం వద్ద ఆధార్ లింక్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు మాజీ సర్పంచ్ రెడ్డి రెడ్డి బాబు, పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, కాకినాడ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సి. హెచ్.శ్రీనివాస్, తాళ్ళరేవు పోస్ట్ ఆఫీసర్ కృష్ణంరాజు, పోస్టల్ సిబ్బంది కామేష్, కె.రాజేష్, స్థానిక పాధ్యాయులు కె.రవీంద్ర, పి.ప్రకృతికుమార్, తాళ్ళరేవు పోస్టల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతతోనే సమాజాభివృద్ధి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

శాంతియుత, న్యాయబద్ధమైన, స్థిరమైన సమాజం సంపూర్ణ అక్షరాస్యతతోనే సాధ్యమని జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకటరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకుని శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఆయన మాట్లాడారు. అక్షరాస్యత ప్రాముఖ్యతను తెలియజేసేందుకుగాను 1967 సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. విద్య ప్రాథమిక మానవ హక్కు అని అన్నారు. సంపూర్ణ అక్షరాస్యత దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నా ఇంకా నిరక్షరాస్యత కొనసాగుతుందన్నారు. సామాజిక ఆర్థిక స్థితి, పేదరికం, లింగ అసమానతలు సంపూర్ణ అక్షరాస్యతకు అవరోధంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మ గౌరవాన్ని, జీవన ప్రామాణాలను మెరుగు పరిచేందుకు విద్య అవసరమని వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా బాల బాలికలకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్.శ్రీనగేష్, చింతపల్లి సుబ్బారావు, రవిశంకర్ పట్నాయక్, రాఘవరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఒక వ్యక్తి గాయం లేదా అనారోగ్యంతో బాధ పడుతున్నప్పుడు వారికి అందించే తక్షణ సహాయాన్ని ప్రథమ చికిత్స అంటామని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రథమ చికిత్స ప్రాముఖ్యతను తెలియజేయడానికి, అవగాహన కల్పించడానికి ఏటా సెప్టెంబర్ నెల రెండో శనివారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. రోగి పరిస్థితి మరింత దిగజారకుండా నివారించడంలో ప్రథమ చికిత్స ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రవిశంకర్ పట్నాయక్, రాఘవరావు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న సభ్యులు

ఫిజియోథెరపీతో పలు వ్యాధులు నయం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

అనారోగ్యం, వైకల్యం లేదా గాయాలతో బాధపడుతున్న వ్యక్తులను ఫిజియోథెరపీ ద్వారా నయం చేయవచ్చని ఆ వైద్య నిపుణులు డాక్టర్ కె.వెంకటరమణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫిజియోథెరపీ వృత్తిని ప్రోత్సహించడానికి, నైపుణ్యాన్ని పెంచడానికి 1996 నుంచి సెప్టెంబర్ 8న ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రజల శరీరాన్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచేందుకు ఫిజియోథెరపిస్టులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని అన్నారు. నడుం నొప్పి, భుజం నొప్పి, తలనొప్పి, కండరాల బలహీనత, క్యాన్సర్, అల్జీమర్స్ వ్యాధి, ఆస్తమా, బ్యాలెన్స్ డిజార్డర్స్ మొదలైన అనేక వ్యాధులను ఫిజియోథెరపీ ద్వారా నయం చేయవచ్చునని డాక్టర్ వెంకటరమణ తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ వెంకట రమణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యనమల రామం, రవిశంకర్ పట్నాయక్, రాఘవరావు, రాజా, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (II ADDNL DISTRICT JUDGE) AT: KHAMMAM
M.V.O.P.NO.475 OF 2021
BETWEEN:
Udugu Naveen Kumar, ..Claim petitioner
AND
Vasamsetti Suribabu & another ..Respondents
To,
1). Vasamsetty Suri Babu, S/o Subba Rao, Age: 43 yrs, Occ: Driver of Lorry bearing No. AP 05 TM 5868 , R/o Seetharampuram Village, Tallarevu Mandal, East Godavari District.
2) Padala Satya Veda Mani, W/o Padala Bala Veera Venkata Ramana, R/o H.No. 23-7-11/3, Kommireddy Vari Vedhi, Kakinada, East Godavari, Andhra Pradesh
Whereas the above named claim petitioner filed the above claim petition for granting compensation on account of injuries sustained by him in a motor vehicle accident occurred on **19.03.2020 at 1600 at** Jandala vagu Yellandu to Mahabubabad Road. You are hereby required to appear before this Hon'ble court on **25.09.2023 at 10-30 AM** in person or by pleader duly instructed able to answer all material questions relating to the above proceedings
//By order of the court//
PATIBANDLA SANJAY KUMAR
Advocate,
H.No. 5-1-623 (Old), 9-623 (New)
Behind Old Collector Office,
V' Lane, Kaviraj Nagar, KHAMMAM
TG State. Cell : 9848144038

ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తాం

ఎపిజిపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామి రెడ్డి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వోద్యోగులకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎపి ఉద్యోగుల సమాఖ్య (ఎపిజిఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామి రెడ్డి హామీ ఇచ్చారు. స్థానికఆర్.అండ్.బి అతిథి గహంలో శనివారం జరిగిన సమాఖ్య తూర్పు గోదావరి జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన వెంకట్రామి రెడ్డి మీడియాతో మాట్లాడారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా అన్ని రకాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. 2018లో 16 సంఘాలతో ఏర్పాటు చేసిన ఈ సమాఖ్యలో ప్రస్తుతం 130కి పైగా సంఘాలు చేరాయని, ఇది ఉద్యోగులకు తమ సమాఖ్యపైన ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం చెప్పిన వాటిని అమలు చేయించామని, చెప్పని వాటిని కూడా చేయిస్తున్నట్లు తెలిపారు.కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఫైల్‌పై గవర్నర్ సంతకం చేశారని, ఆర్డినెన్సు అమలులోకి రాబోతోందన్నారు. పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని కోరినట్లు తెలిపారు. 2004 సెప్టెంబర్ నుంచి ఓపీఎస్ అమలు చేయాలని కోరామని, రాబోయే కేబినెట్ సమావేశంలో చేయిస్తామని ముఖ్యమంత్రి జగన్ చెప్పారని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ అరవ పాల్, రాష్ట్ర వైస్ ఛైర్మన్ విప్పర్తి నిఖిల్ కష్ణ, ఎపిఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మేడ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉందుర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ నియామకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య తూర్పు గోదావరి జిల్లా కమిటీని నియమించారు .జిల్లా చైర్మన్‌గా పి.వెంకటరత్నం, సెక్రటరీ జనరల్‌గా జి.గిరి ప్రసాద్ వర్మ నియమితులయ్యారు. కో ఛైర్మన్లుగా నరేష్ కుమార్, చైతన్య కుమార్, బి.చిట్టిబాబు, ఆర్.శ్రీనివాస్, వైస్ ఛైర్మన్లుగా గెడ్డం సత్య వర ప్రసాద్, కవల వెంకట రావు, ఎం.వి.రెడ్డి, సాయిరామ్, కన్వీనర్‌గా కూచిమంచి సూర్యనారాయణ, కోశాధికారిగా శ్రీవిద్య నియమితులయ్యారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఆరుగురు, సంయుక్త కార్యదర్శులుగా ఆరుగురు, ప్రచార కార్యదర్శులుగా ఆరుగురు, కార్యవర్గ సభ్యులుగా మరో 20 మందిని నియమించారు.

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపుదల చేసుకుంటూ పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని విష్ణు ఇంజినీరింగ్ కాలేజ్ ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ బి. తిరుమలరావు సూచించారు. స్థానిక శార్వాణి ఇంగ్లిష్ మీడియం స్కూల్లో రెండు రోజులపాటు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ ఫణి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో మండల పరిధిలోని వాదాలకుంట, దుద్దుకూరు, గోపాలపురం జెడ్‌పిహెచ్ఎస్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం, స్థానిక శార్వాణి స్కూల్ చెందిన విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలపై తమ ప్రతిభను కనబరిచారు. ముగింపు సభలో తిరుమల రావు మాట్లా డుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడం పట్ల అభినందనలు తెలిపారు. గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు బ్లైండ్ స్టిక్ అంశంపై ప్రతి భను కనబరిచి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఆమ్లాలు క్షారాలు అంశంపై ప్రతిభ కనబరిచిన స్థానిక శార్వాణి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ గుప్తా, డాక్టర్ రాజేష్ యాదవ్, కోఆర్డినేటర్ ఎస్ పి శివ నాగేశ్వర్ ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: మంత్రి వేణు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కూళ్ల గ్రామపంచాయతీలో ఎన్ఆర్‌జిఎస్ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి మాట్లాడారు. పేదరికాన్ని నిర్మూలించాలని పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హులైన వారికి పథకాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. ఒక కూళ్ల గ్రామంలోనే అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు, వైసిపి నాయకులు రేవు శ్రీను, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, పెట్ట శ్రీనివాసరావు, ఎంపిపి పంపన నాగమణి, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ, సర్పంచ్ పిల్లి రాంబాబు, జిల్లా వ్యవసాయ కమిటీ సభ్యులు బత్తుల అప్పారావు, మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, యర్రంశెట్టి సాయి బాలాజీ, ఎంపిటిసి సభ్యుడు పిల్లి దుర్గాప్రసాద్, వాసంశెట్టి శ్యామ్, టేకుమూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి వేణు

రహదారిని నిర్మించండి మహా ప్రభో..

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని రంప ఎర్రంపాలెం గ్రామానికి నూతన రహదారి నిర్మించాలని అ గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండల కేంద్రమైన గోకవరం నుంచి రంప ఎర్రంపాలెం గ్రామానికి గల మూడు కిలోమీటర్ల రహదారి గోతులు పడి అద్వాన స్థితికి చేరుకుంది. ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు గోతుల్లో పడి నరకయాతన అనుభవిస్తూ ప్రయాణాన్ని సాగిస్తున్నారు. ఐదేళ్ల కిందట ఈ రహదారికి మరమ్మత్తులు చేపట్టినప్పటికీ అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ రహదారికి ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో రహదారి మొత్తం గోతులు పడి ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గోకవరం నుంచి రంప ఎర్రంపాలెం మీదుగా, గంగంపాలెం, సూది కొండ, తిరుమ లాయపాలెం, మల్లిసాల, జగ్గంపేట, కనుపూరు, గాదరాడ వంటి ప్రాంతాలకు రోజు వందలాదిమంది ప్రయాణికులు తమ ప్రయాణాలను సాగిస్తున్నారు. ఈ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు గోతుల్లో పడి ప్రమాదాలుకు గురవడమే కాకుండా ప్రయాణించే వాహనాలు గోతుల్లో పడి మరమ్మతులకు గురవుతున్నాయి. ప్రభుత్వం ఈ రహదారి మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ప్రయాణికులు స్థానిక అధికారులకీ, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేదు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఈ రహదారి మరమ్మతులకు నిధులు మంజూరు అయ్యాయని పనులు చేయడానికి కాంట్రాక్టర్‌ను పిలిచినప్పటికీ ఎవరు ముందుకు రావడంలేదని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తక్షణమే రంప ఎర్రంపాలెం రహదారికి మరమ్మ తులు చేపట్టి నూతన రహదారిని నిర్మించాలని ప్రయాణికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గోతులు పడిన రంపఎర్రంపాలెం రహదారి

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
O.S No. 109/2022
Between: **Satti Appareddy** --Plaintiff
And: **Dandangi Vinod Kumar and another** --Defendants
To,
D-2. Guluvendala Venkataramana, S/o Satyanarayana, aged about 52 years, Attender,Exam center, JNTU College KAKINADA East Godavari District, residing at Ashok Nagar, KAKINADA, East Godavari District.

పై నెంబరు దావాలో మీకు నోటీసులు సర్వీస్ గానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం **తేది 15-09-2023**న వాయిదా యున్నది గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని కోర్టుకు పై **తేదిన ఉదయం 10.30 గం॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరుచు కొనవలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

B. GOVINDA RAJU
Advocate,
AMADALAVALASA.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు తూర్పు గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, తాడిపూడి గ్రామ కాపురస్తురాలు **జుట్టా రెడ్డియ్య గారి భార్య దైవ కృప నాగమణి** నాకు ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా.., నా క్లయింటు ఏలూరు జిల్లా, టి.నర్సాపురం మండలం, గుర్వాయి గూడెం గ్రామములోని ఆర్.ఎస్.నెం. 181-1లో య.2-82 సెంట్లు యొక్క ఒరిజినల్ డాక్యుమెంటు నెం. 3416/2010, తాడిపూడి నుండి తాళ్ళపూడి జిరాక్సు తీయించుకొనుటకు వెళ్ళుచుండగా పడిపోయినది. దొరికిన వారు అందజేయగలరు.

గర్రే శ్రీనివాసరావు
న్యాయవాది, కొవ్వూరు. సెల్: 99122 11555

ప్రకటన

పెద్దాపురం మండలం, దివిలి గ్రామానికి చెందిన ఏడిద శ్రీనివాసరాజా, తండ్రి: విష్ణుమూర్తి (లేటు) తెలియజేయునది ఏమనగా నేను దివిలి గ్రామానికి చెందిన శ్రీకాకుళపు సర్వేశ్వరరావు, తండ్రి: చినసీతారామస్వామికి చెందిన సర్వే నెం. 30-1లో, పాత డో.నెం. 2-142, కొత్త డో.నెం. 2-144కు సంబంధించిన బంగాళ పెంకుటిల్లు, పెంకుల షెడ్డులకు సంబంధించి 291 చ॥గ॥లు కొనడం జరుగుతున్నది. దీనిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయవలెను.

ఏడిద శ్రీనివాసరాజా
తండ్రి: విష్ణుమూర్తి (లేటు)
మెయిన్ రోడ్, దివిలి,
పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 98856 93999

పత్రికా ప్రకటన

నా క్లయింటు జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామ కాపురస్తులు **యర్రజర్ల సూరమ్మ, పెదతాతయ్య** నాకు యిచ్చిన సంజాయిషిపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు పేరవున్న యర్రజర్ల సూరమ్మ గారికి జగ్గంపేట సబ్-రిజిస్ట్రార్ పరిధిలో, జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామంలో జిరాయితీ మెరక రి.స.నెం. 311-1లో నా క్లయింటు తాలూకా య.0-10ట్లులో తూర్పు వైపున య.0-05ట్లు లేక 242 చ॥గ॥ లేక చ॥మీ॥ 203.28 లు భూమికి హద్దులు: **తూర్పు:** రోడ్డు 45 అ॥లు. **దక్షిణం:** 50. **పడమర:** నా తాలూకా 45. **ఉత్తరం:** షేక్ అప్పా సాహెబ్ గారి ఇల్లు.

గతంలో యర్రజర్ల జానకిరావు, తండ్రి: పెదతాతయ్య గారికి వ్రాసిన దానపట్టా రీవొకేషన్ (రద్దు దస్తావేజు) ది.15-07-2023 (డాక్యుమెంటు నెం. 2770/2023 అయివున్నది) పైన తెలిపిన భూమి నా క్లయింటు స్వాధీనములోనేయున్నది. అది వేరేవారికి అమ్ముటకు నా క్లయింటుకు సర్వహక్కులు కలవని తెలియ జేయుచున్నారు. పై భూమిపై ఎవరికైనా అభ్యంతరములు ఉంటే 15 రోజులలోగా తెలియపర్చగలరని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

పి.మురళీ మోహన్ వెంకటరమణ
అడ్వకేట్, రామచంద్రపురం. సెల్: 98489 02847

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు అమలాపురం
I.A.No. 48/2021 in O.S.No. 28/2011
బిట్వీన్:
బంగారు నాగ వెంకట రాజ గోపాల నరసింహారావు @ గోపి వగైరాలు
...పిటీషనర్లు /వాదులు
VS
శ్రీమతి పర్రిపాటి నాగమణి వగైరాలు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు
టు:
ఆర్-9: చినమిల్లి సత్యనారాయణ, తండ్రి: గెల్లి సత్యనారాయణ, 24 సం॥లు, హిందూ, పురుషుడు, డో.నెం.6-1-12, అమలాపురం, APJCJC.
ఆర్-11: వీరవెంకట సత్యనారాయణ సూర్యదేవ్, తండ్రి: వెంకట రామారావు, 43 డో.నెం.1-23, జన్నుపల్లి, అమలాపురం, APJCJC.

పై నెంబరు దావా మీపై మరికొందరిపై దావా షెడ్యూలు ఆస్థి పంపకాల నిమిత్తమై పైన చూపబడిన పిటీషనర్లు దాఖలు చేయగా సదరు దావా ది.11-02-2020వ తేదీన పై కోర్టు వారి డిపాల్టుకు డిస్‌మిస్ చేయగా సదరు దావాను పునరుద్దరించమని కోరుతూ పై కోర్టు నందు పై పిటీషన్ దాఖలు చేయడమైనది. సదరు పిటీషను నందు కోర్టు వారి ఉత్తర్వుల పై మీపై ఎన్ని సార్లు నోటీసులు పంపినప్పటికీ అమలు జరగ నందున పై కోర్టు వారి ఉత్తర్వుల పై ఈ పేపరు ప్రకటన ద్వారా పై ఐ.ఎ.లో నోటీసులు తీసుకోవడమైనది. కావున మీరు **ది.15-09-2023వ తేదీన గం॥10:30 ని॥ల లగాయితు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై పై పిటీషను పై తగు సమాధానం తెలుపవలెను.** లేనిచో మీపై పరోక్షంలో సదరు ఐ.ఎ. పై తగు ఉత్తర్వులు ఇచ్చెదరు అని ఇందుమూలముగా తెలియజేయగమైనది.

వి.వెంకటాచార్యులు
వి.ఎస్.కె.శ్రీరంగనాథన్
అడ్వకేట్, నర్సాపురం.
సెల్: 94408 55515